జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 22 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 4



# మార్చి 25 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మార్చి 25 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ నిర్వహించే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ క్రింద పాఠశాలల ఎంపిక కోసం 2026–27 విద్యాసంవత్సరానికి ప్రసిద్ధ, గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.దరఖాస్తు చేసుకునే పాఠశాలలు స్టేట్ లేదా సెంట్రల్ బోర్డు ద్వారా గుర్తింపు పొంది ఉండాలని, గత 5 సంవత్సరాల్లో 7వ, 10వ తరగతిలో

మిగతా 2 లో...



# సమాజానికి మార్గదర్శకుడు సంత్ సేవాలాల్

- స్థలాన్ని పరిశీలించండి ఎమ్మార్వో కు సూచన.
- వైరా ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్.

**కారేపల్లి,ఫిబ్రవరి 21,ప్రజా జ్యోతి:** మానవ సమాజానికి మార్గదర్శకుడు సంతు సేవాలాల్ అని ఆయన ఆశయాల సాధన కోసం బంజారా లు పాటుపడాలని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ పి.శ్రీజ, లైవ్ రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్ జాదవ్ అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి ఎమ్మార్వో కార్యాలయ సమీపంలో శనివారం సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకలు ఘనంగా కమిటీ సభ్యులు బానోతు హిరాలాల్, బానోత్ బాలు నాయక్ కమిటీ పర్యవేక్షణలో మండల తాసిల్దార్ ఏ.రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమకి ముఖ్య అతిథులుగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, బీసీ ఎస్సీ కార్పొరేషన్ డిడి వైరా నియోజకవర్గ సంతు సేవాలాల్ మహారాజు జయంతి ఉత్సవాల నిర్వాహకురాలు జ్యోతి, ఐటిడిఏ డిడి విజయలక్ష్మి లు ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా కారేపల్లి బస్టాండ్ సెంటర్ నుంచి బంజారాల సాంప్రదాయ దుస్తులతో, మహిళ మనుల బంజారా సాంప్రదాయ నృత్యాలతో బోగి బండారు జరిగే స్థలం వరకు భారీ ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా భోగ్ బండార్ కార్యక్రమం లో భాగంగా

మిగతా 2 లో...

# క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ 2025-26 బాల్ బ్యాట్మెంటన్ స్టేట్ మీట్ ను లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్టేట్ మీట్ లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో శనివారం నిర్వహించిన సీఎం కప్ 2025–26 బాల్ బ్యాట్మెంటన్ స్టేట్ మీట్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో బాల్ బ్యాడ్మింటన్ స్టేట్ మీట్ జరగడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాల్ బ్యాట్మెంటన్, ఆర్చరీ క్రీడలకు సంబంధించి జిల్లాలలో అత్యుత్తమ ప్రదర్శనలు కనబరిచిన క్రీడాకారులు నేడు ఖమ్మంలో రాష్ట్ర స్థాయి మీట్ లో పాల్గొంటున్నారని కలెక్టర్ తెలిపారు.జిల్లా స్థాయి పోటీలలో మంచి ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు చేరుకున్న క్రీడాకారులకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్రీడా స్ఫూర్తితో స్టేట్ మీట్ లో పాల్గొనాలని,గెలుపోటములు

మిగతా 2 లో...

# ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగల అరెస్ట్

- సింగరేణి సి ఐ ఎన్, సాగర్.



**కారేపల్లి, ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి:** కామేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాల కేసును పోలీసులు సమర్థవంతంగా ఛేదించి, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన కాపర్ వైర్ ని కూడా స్వాధీనం చేసుకున్నారు.సింగరేణి సీఐ ఎన్. సాగర్ శనివారం తెలిపిన వివరాల ప్రకారం,శుక్రవారం కామేపల్లి క్రాస్ రోడ్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా వెళ్తున్న స్కూటీని పోలీసులు నిలిపివేశారు. స్కూటీపై వెళ్తున్న వ్యక్తులను విచారించగా విచారణలో నిందితుడు వివిధ ప్రాంతాల్లో వరుసగా ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది.విచారణలో నిందితులు కామేపల్లి తో పాటు ఖమ్మం జిల్లా పరిధిలోని కారేపల్లి, ఖమ్మం 3 టౌన్, అర్బన్, రూరల్, నేలకొండపల్లి,

మిగతా 2 లో...

# సంక్షేమం,అభివృద్ధి ఫలాలతో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాదం
- పాదయాత్రగా వెళ్లి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం
- చైర్మన్ హోదాలో ఆలయానికి విచ్చేసిన సుజాతకి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం



**మధిర : ప్రజా జ్యోతి** జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. మధిర మున్సిపల్

మిగతా 2 లో...

## ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగల అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి...)

కొణిజర్ల పోలీస్ స్టేషన్ పరిధుల్లో దొంగతనాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయ్యింది.మొత్తంగా 13 దొంగతన కేసుల్లో, సుమారు 19 ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి, అందులోని కాపర్ వైర్ ను అపహరించినట్లు అయన తెలిపారు. అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు A1: దేవల్ల శ్రీకాంత్ – వృత్తి: సుతారి మేస్త్రి, నివాసం: ప్రస్తుతం పాండురంగాపురం, ఖమ్మం అర్బన్ మండలం. A2: పేంద్ర సురేష్ – వృత్తి: పాత ఇనుము కొట్టు వ్యాపారి, నివాసం: బుర్హాన్ పురం, ఖమ్మం. A3: సింగజోగి యాదగిరి – వృత్తి: పాత ఇనుము కొట్టు వ్యాపారి, నివాసం: మామిళ్లగూడెం, ఖమ్మం. ఈ కేసులలో.. సుమారు 100 కిలోల ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్, దొంగతనానికి ఉపయోగించిన స్కూటీ (TG 04 2014) స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసులో సంబంధం ఉన్న ఇంకా ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు గుర్తించామని, వారిలో ఒకరు ఖమ్మంలో, ఇద్దరు హైదరాబాద్ లో ఉన్నారని, వారిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు. Sec. 303(2), 112, 317(2) BNS సెక్షన్ల కింద, అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినాము.ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన కామేపల్లి ఎస్ ఐ శ్రీకాంత్, పోలీస్ స్టేషన్ సిబ్బందిని, సహకారం అందించిన కారెపల్లి ఎస్ ఐ, బి.గోపి,పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించారు. ట్రాన్స్ఫార్మర్ లు, విద్యుత్ పరికరాలు, కాపర్ వైర్ దొంగతనాలు, ప్రజా భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని, ఇలాంటి నేరాలకు పాల్పడేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని, అలాగే దొంగిలించిన విద్యుత్ సామగ్రిని కొనుగోలు చేసే వారిపైనా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సిఐ తెలిపారు.

## మార్చి 25 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

90 శాతం కంటే ఎక్కువ ఉత్తీర్ణత, 50 శాతం కంటే అధిక విద్యార్థులకు ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని అన్నారు. పాఠశాలలకు విశాలమైన గదులు, క్రీడా ప్రాంగణం, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు, లైబ్రరీ,కంప్యూటర్ ల్యాబ్,అనుభవజ్ఞులైన అర్హత కలిగిన బోధనా సిబ్బంది, 50 శాతం కంటే ఎక్కువ సాధారణ సిబ్బంది ఉండాలని అన్నారు.ఆసక్తి, అర్హత కల్గిన ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు తమ సర్టిఫికెట్లతో డిప్యూటీ డైరెక్టర్,షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ,ఎస్ –34 , కలెక్టరేట్ సముదాయం, వి. వెంకటాయపాలెం, ఖమ్మం కార్యాలయంలో మార్చి 25 లోగా సమర్పించాలని అన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కలెక్టర్,చైర్మన్ అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ ద్వారా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాలి



(మొదటి పేజీ తరువాయి...)

మన చేతులలో ఉండవని, మన చేతిలో ఉన్నంత వరకు ప్రయత్నం చేయాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడానికి సీఎం పోటీలు ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. అద్భుత ప్రతిభ కనబరిచి ఖమ్మం కు పేరు తేవాలని మేయర్ తెలిపారు.అనంతరం రాష్ట్రస్థాయి అర్చరీ పోటీలలో విజేతలకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మెడల్స్, సర్టిఫికేట్ లను ప్రధానం చేశారు.క్రీడా జెండాను ఎగురవేసి ప్రారంభ పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో కలిసి కాసేపు బాల్ బాడ్మింటన్ కలెక్టర్ ఆడారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి టి.సునీల్ రెడ్డి, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రమణ, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుట్ట శంకరయ్య, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి. సురేష్, కార్యదర్శి బి. శ్రీనివాస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ రవి, ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ కె.నవీన్,బ్లూమింగ్ మిందాస్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి క్రిస్టోఫర్, ఎస్ జిఎఫ్ కార్యదర్శి రామారావు, సంయుక్త కార్యదర్శి ఆదర్శ్, చిన్ని,క్రీడాకారులు భూక్యా ఉమ,ఉపేందర్, భూక్యా గోపి,శశికళ,బయ్య నవీన్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి మార్గదర్శకుడు సంత్ సేవాలాల్

(మొదటి పేజీ తరువాయి...)



అగ్నికి నైవేద్యం సమర్పించి సంతు సేవాలాల్ మహారాజ్ చిత్రపటం వద్ద ముఖ్యులు, అధికారులు కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ బంజారా సమాజానికి మార్గదర్శకుడు, హిందూ ధర్మ గొప్పతనాన్ని తెలియజేసిన మహానుభావుడని చెప్పారు. అందరి క్షేమం కోసం పోరాడిన వ్యక్తి అని గ్రామాల్లో ప్రజలు బాగుండాలని ఆయన సంకల్పం అన్నారు. కష్టపడి పని చేయాలి, తోటి వారిని గౌరవించుకోవాలి, మత్తు పదార్థాలకు బానిస కావద్దు. గ్రామ, దేశ, అభివృద్ధికి పాటుబడాలని ఆయన గత మూడు వందల సంవత్సరాల క్రితమే ప్రజలకు బోధించారు. గాంధీ చూపించిన శాంతియుత మార్గం కంటే ముందు సంతు సేవలల్ మహారాజు నవ సమాజం కోసం, మానవ మనుగడ కోసం, భవిష్యత్తులో మానవుని జీవన విధానాలు ఎలా ఉండాలి శాంతియుత మార్గంలో నడిచినప్పుడే మానవులు ప్రశాంతంగా జీవించగలరని ఆయన బోధించారు. పోరాట యోధులను విస్మరించవద్దని ఏజెన్సీ ప్రాంతాల్లో సర్వీస్ ఇస్తేనే అధికారులు ఉన్నత స్థానం పొందుతారని అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో సేవాలాల్ జయంతి వేడుకలకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించాలని ఎమ్మార్వో ను ఆదేశించారు. రాబోయే సంవత్సరం ఆ స్థలంలోని జయంతి వేడుకలు నిర్వహించాలన్నారు. తన నిధుల నుండి 10 లక్షల రూపాయలు కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమాజంలో విద్య ప్రధానమైన అంశమని ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యతో చదువు, సంస్కారం అలబడుతుందన్నారు.చిన్ననాటి నుంచే జగదాంబ భక్తుడిగా నిలిచిన సేవాలాల్ మహారాజ్ గోవుల సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చారని, గుత్తి ప్రాంతంలో కరువు రావడంతో కర్ణాటకలోని బళ్లారి వైపు వలస వెళ్లినట్లు చరిత్రలో చెప్పుకుంటారని వివరించారు. బంజారా జాతిని ఆపదల నుంచి రక్షించేందుకు పాటించాల్సిన ఆచారాలు, పూజించాల్సిన దేవతల గురించి దేశమంతా తిరిగి ప్రచారం చేశాడని తెలిపారు. లంబాడ ఐక్యవేదిక సభ్యులు ఎమ్మెల్యే రాందాస్ నాయకును గజమాలతో సత్కరించారు. అనంతరం మండలంలోని 41 గ్రామ పంచాయితీ సర్పంచులను ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో ఎమ్మెల్యే శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ వెంకన్న, ఆర్డబ్ల్యూసీఐ ఈఎస్ బి.నరేందర్, కారేపల్లి రూరల్ సిఐ ఎన్.సాగర్, ఎస్సై బి. గోపి, ఏ పీఎం పి. వెంకటేశ్వర్లు, ఏపీవో బి.కోటేశ్వర రావు, మండల స్థాయి అధికారులు, 41 గ్రామపంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ దేవుల నాయక్, పెద్ద బోయిన ఉమా శంకర్, బానోతు రామ్మూర్తి నాయక్, అడ్డగోడ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- గ్రామాలలో సర్పంచ్ లు సుపరిపాలన అందించాలి
- ఆర్థిక సంఘం నిధులతో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు
- డి.పి.ఆర్.సి. సెంటర్ లో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.డి.పి.ఆర్.సి. సెంటర్ లో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.సర్పంచ్ లకు పెద్ద బాధ్యత ఉంటుందని, రాబోయే 5 సంవత్సరాల పాటు బాధ్యత బాగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. సర్పంచ్ విధి నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలు, కార్యచరణపై ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు 5 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని అన్నారు.పంచాయతీ కనీస బాధ్యతలు కట్టుదిట్టంగా నిర్వహిస్తే, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారని కలెక్టర్ అన్నారు. గ్రామ పారిశుధ్యం పరిశీలించి గ్రామ సర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి పనితీరు చెప్పవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు చెత్త సేకరణ సజావుగా జరుగుతుందా, పారిశుధ్య నిర్వహణ ఎలా ఉంటుంది అనే అంశాన్ని సర్పంచ్ పర్యవేక్షించాలని అన్నారు.గ్రామాలలో పచ్చదనం పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామ అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ దగ్గర అందుబాటులో ఉన్న నిధులు ఎలా ఖర్చు చేయాలో పటిష్ట కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. పంచాయతీ పాలక వర్గం సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహించి తీసుకున్న నిర్ణయాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు.గ్రామ సర్పంచ్ లు అధికారులతో సమన్వయంతో పని చేస్తూ గ్రామసమస్యలు పరిష్కారానికి కృషిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పని చేస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.గ్రామాలలో పన్ను వసూలుపై సర్పంచ్ శ్రద్ధ పెట్టాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పన్ను కట్టేలా ప్రజలను ప్రోత్సహించాలని, పన్ను ఎగవేత ఎట్టి పరిస్థితుల్లో సహించవద్దని, పాత పన్ను బకాయిలు కూడా వసూలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.మన గ్రామాలను దేశంలో అత్యుత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దుతూ జాతీయ స్థాయి అవార్డులు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పంచాయతీ పాలనపై సర్పంచ్ పట్టు సాధిస్తే అభివృద్ధి మరింత మెరుగ్గా సాధ్యం అవుతుందని అన్నారు.ఆర్థిక సంఘం నిధులు 33 కోట్ల రూపాయలు జిల్లాలో గ్రామ పంచాయతీ లలో జమ అయ్యాయని, వీటిలో 20 కోట్ల రూపాయలు గ్రామాలలో పారిశుధ్య, పంచాయతీ సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లులు వంటి టైడ్ గ్రాంట్ నిధులు, 13 కోట్ల రూపాయలు అభివృద్ధి నిధులు ఉన్నాయని, మార్చి 31 వరకు మరిన్ని నిధులు జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.ఆర్థిక సంఘం నిధులను దుబారా చేయకుండా సక్రమంగా వాడుకునేందుకు గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో రోడ్లు,డ్రైన్ల నిర్మాణం మాత్రమే అభివృద్ధి కాదని, గ్రామాలలో మెరుగైన పారిశుద్ధ్యం, పచ్చదనం పెంచడం వంటి పనులు కూడా అభివృద్ధి అవుతాయని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో ప్రభుత్వ పథకాల అమలు తీరు కూడా సరిగా అవుతుందో లేదో దృష్టి పెట్టాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి రాంబాబు,అధికారులు, గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం,అభివృద్ధి పలాలతో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి

(మొదటి పేజీ తరువాయి...)



చైర్ పర్సన్ గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన సామినేని సుజాత, పాలకవర్గ సభ్యులతో కలిసి కుటుంబ సమేతంగా ఇల్లందరపాడు గ్రామం నుండి జమలాపురం వరకు పాదయాత్రగా వెళ్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.చైర్మన్ హోదాలో తొలిసారి విచ్చేసిన సామినేని సుజాతకి ఆలయ అర్చకులు సాంప్రదాయ బద్ధంగా పూర్ణకుంభంతో ఆహ్వానం ఘన స్వాగతం పలికారు.ఆలయంలో చైర్మన్ సుజాత ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, చైర్మన్ సుజాతకి అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు.జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో మధిర నియోజకవర్గం సుభిక్షంగా విలసిల్లాలని, సంక్షేమం, అభివృద్ధి పలాలతో మధిర నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో విరిసిల్లాలని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,దెందుకూరు మాజీ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, వైస్ చైర్మన్ కోన ధని కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిడిఎ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ

- పేద,మధ్యతరగతి మహిళలకు ఆర్థిక చేయూత లక్ష్యంగా సేవా కార్యక్రమం





**కల్లూరు, ఫిబ్రవరి 21: ప్రజా జ్యోతి** సమాజ సేవా దృక్పథంతో పనిచేస్తున్న సి డి ఏ ఆధ్వర్యంలో పేద మరియు మధ్యతరగతి మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబాభివృద్ధికి తోడ్పడాలని ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సి డి ఎ కార్యదర్శి ఎనోష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ మాధవి చేతుల మీదుగా కుట్టుమిషన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు సమాజంలో స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి దోహదం చేస్తుంది. ఒక మహిళ ఆర్థికంగా బలపడితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు. సి డి ఎ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని ఆమె అభినందించారు.సి డి ఎ సంస్థ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను కూడా నిర్వహిస్తోంది. 2023 నుండి ప్రతి సంవత్సరం 100 మంది మహిళలకు ఉచిత శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు స్వంతంగా కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసుకుని ఆదాయం సంపాదిస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని వివరించారు.అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని సి డి ఎ ఆధ్వర్యంలో మంచి నీటి బోర్లు ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటివరకు 350 ఉచిత నీటి బోర్లు ఏర్పాటు చేసి అనేక గ్రామాల్లో ప్రజలకు శుద్ధమైన తాగు నీరు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు.సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎడ్యుకేషన్ ఫీడింగ్ సెంటర్ ద్వారా 120 మంది పేద విద్యార్థులకు భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరమవుతున్న పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమాలు దాతలు, స్నేహితుల సహకారంతో కొనసాగుతున్నాయని సి డి ఎ కార్యదర్శి పి. ఏనోష్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది మహిళలు, విద్యార్థులకు సహాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవిని శాలువల తో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నా బాలరాజు, మండల అధ్యక్షులు తేళ్ల ఎబినేజర్, సిస్టర్ చంద్రలీల, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, సేవాభావంతో పని చేస్తున్న వాలంటీర్లు పాల్గొన్నారు. లబ్ధిదారులు సి డి ఎ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

## డిజిట్ ఐటీ కంపెనీలో కొలువులు సాధించిన మిస్ట్ విద్యార్థులు



**సత్తుపల్లి ఫిబ్రవరి21(ప్రజా జ్యోతి ):** స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ ఫైనల్ ఇయర్ విద్యను అభ్యసిస్తున్న జె.కృష్ణ ప్రసాద్,ఎల్ రమ్య డిజిట్ ఐటి కంపెనీ హైదరాబాద్ లో ఒక్కొక్కరు 1.80 లక్షల వార్షిక వేతనంతో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ గా కొలువులు సాధించటం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ తెలియజేశారు.ఈ సందర్భంగా కొలువులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబశివరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఉదయ్ కిరణ్ భార్గవ్, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. వి. రామచంద్ర రావు, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ టి. రవీందర్ రెడ్డి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ టి. రాఘవ రాజు,వివిధ విభాగాలు అధిపతులు, అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది అభినందనలను తెలియజేశారు.

## గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు

- ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి.



**కల్లూరు ఫిబ్రవరి 21: ప్రజా జ్యోతి :** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామాలలో గ్రామ బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు సిడిపిఓ నిర్మల జ్యోతి తెలిపారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో సూపర్వైజర్ సంధ్యారాణి పర్యవేక్షణలో గ్రామ బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ నిర్మలజ్యోతి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు కన్వీనర్ గా 20 మంది సభ్యులతో ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పుల్లయ్య బంజర గ్రామంలో మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్లు కిష్టం శెట్టి లక్ష్మి, పెద్ద బోయిన నరసింహారావు అధ్యక్షులుగా అంగన్వాడీ టీచర్లు విజయ లక్ష్మి, శ్రీలక్ష్మి కన్వీనర్లుగా వార్డ్ ఆఫీసర్ తనుజ, ప్రభుత్వ పాఠశాల హె చ్.ఎం, ఏఎన్ఎం,ఆలయ పూజారులు, చర్చి పాస్టర్లు, పోలీస్ కానిస్టేబుల్, ఆర్ఎంపీ డాక్టర్ తదితర 20 మంది సభ్యులతో గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు చేసామన్నారు. గ్రామాల్లో బాల్యవివాహాలు జరగకుండా చూడడం, బాలల అక్రమ రవాణా, పాఠశాలలో విద్యార్థుల డ్రాప్ అవుట్స్ , బాల కార్మికులను గుర్తించడం తదితర విషయాలపై నిరంతరం కమిటీ పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## హైకేర్ హాస్పిటల్, మధిరలో విజయవంతమైన గాల్ బ్లాడర్ శస్త్రచికిత్స





**మధిర ప్రజా జ్యోతి:** స్థానికంగా ఉన్న హై కేర్ హాస్పిటల్లో మరో విజయవంతమైన శస్త్రచికిత్స నిర్వహించబడింది. తీవ్రమైన గాల్బ్లాడర్ రాళ్ల సమస్యతో బాధపడుతున్న రోగికి అధునాతన లాపరోస్కోపిక్ విధానంలో శస్త్రచికిత్స చేసి 300కి పైగా రాళ్లను విజయవంతంగా తొలగించారు.ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను లాపరోస్కోపిక్ సర్జన్ డా. వెంకట్, అనస్థీషియా & క్రిటికల్ కేర్ నిపుణుడు డా. సుబ్రహ్మణ్యం మరియు హై కేర్ వైద్య బృందం సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యంగా కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా డా. నవీన్ రెడ్డి మాట్లాడుతూ, ఉన్నతమైన ప్రమాణాలతో క్లిష్టమైన శస్త్రచికిత్సలను నిర్వహించడంలో హై కేర్ హాస్పిటల్ ఎప్పుడూ ముందుంటుందని, ఆధునిక సాంకేతికతతో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాతను సన్మానించిన సర్పంచ్ , ఉపసర్పంచ్



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఇల్లందులపాడు నాలుగో వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేసి ఘన విజయం సాధించి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన సామినేని సుజాత శనివారం జమలాపురం లో మొక్కుబడును తీర్చుకోవడానికి వెళుతుండగా మార్గమధ్యలో మున్సిపల్చైర్మన్ కలిసి చిరు సన్మానం చేసిన ఎర్రుపాలెం సర్పంచ్ నంద్రు అశ్విని,ఉపేసర్పంచ్ షేక్ షాభాష, ఎర్రిపాలెం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఇస్మాయిల్ , ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య వార్డు సభ్యులు రాజేష్, హుస్సేన్,శివాలయం కమిటీ చైర్మన్ మగినం జయమ్మ షేక్ మైసూర్ తదితరులు

## స్టార్ ఎస్ ఎస్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన మేదరి టోనీ



**కారేపల్లి, ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన ఉడతల సంపత్ – సరితలు నిర్మించిననూతన వాటర్ ప్లాంట్ స్టార్ ఎస్ ఎస్ వాటర్ ప్లాంట్ నీ స్థానిక సర్పంచ్ మేదరి టోనీ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పరిశుభ్రతతో కూడిన త్రాగు నీటిని సప్లై చేయాలని,ఈ నూతన వ్యాపారం లాభాలతో ముందుకు వెళ్ళాలి.కారేపల్లి గ్రామే ప్రజలకు నాణ్యత నీటిని సరఫరా చేయాలని కోరుకుంటన్నాని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్ద మ్మ భాగ్యలక్ష్మి, మాజీ వార్డు మెంబర్ గంగరబోయిన సత్యం, పాలిక వీరస్వామి, పేర్ని వెంకటేశ్వర్లు, ఉమా కిరాణ యజమాని రవి, స్థానికులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ లను సన్మానించిన సిడిపిఓ



**కల్లూరు ఫిబ్రవరి 21: ప్రజా జ్యోతి :** ఐ సి డి ఎస్ సి డి పి ఓ నిర్మల జ్యోతి, సూపర్వైజర్స్ ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ కోటేశ్వరి కృష్ణారెడ్డి, లను ఘనంగా సన్మానించారు. నిర్మల జ్యోతి మాట్లాడుతూ డిపార్ట్మెంట్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మోహన్ నాయక్ , శీలం కోటేశ్వరిలు మాట్లాడుతూ శ్రీ శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రశంసించారు. అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి, సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్స్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## చదువే రేపటి అభివృద్ధి మార్గం భరణిపాడు సర్పంచ్ పరసా ప్రసాద్



**వేంసూరు:ఫిబ్రవరి 21 ప్రజాజ్యోతి:** వేంసూరు మండలం లో కందుకూరు గ్రామం ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో పెర్వెల్ పార్టీ ఘనంగా జరిగింది ఈకార్యక్రమంలో ముఖ్య అధితులుగా భరణిపాడు సర్పంచ్ పరసా ప్రసాద రావు మరియు కందుకూరు ఉపసర్పంచ్ గొర్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులే రేపటి అభివృద్ధి మార్గదర్శకాలు కాబట్టి చదువు పట్ల ఆసక్తి కనపరిచి గ్రామానికి దేశానికీ మంచి పేరు తీసుకురావాలి అని చెప్పారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కాలేజీ స్టాప్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వైరా వైస్ చైర్మన్ కోసం చక్రం తిప్పిన.. కట్ల రంగారావు

## • నమ్మకానికి దక్కిన గౌరవం





**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి** వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి కట్ల సంతోష్‌కి దక్కటానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు కీలక భూమిక పోషించారు. కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాలు సహజం అయినప్పటికీ, ఖమ్మం జిల్లాలో మరింత బలంగా ఉన్నాయి. వైరాలో మూడు గ్రూపులుగా ఉన్నా కాంగ్రెస్ వర్గాలు భట్టి వర్గం మున్సిపాలిటీ పైన ఆధిపత్యం చాలాయించింది. ఆ వర్గ నేతలు డాక్టర్ కాప చంద్రకళకి చైర్పర్సన్ పదవి విప్పించుకోగా, మంత్రి పొంగలిటి వర్గానికి చెందిన కౌన్సిలర్లకు పదవులు రాలేదు. రేణుక చౌదరి వర్గానికి చెందిన కట్ల సంతోష్ వైస్ చైర్మన్ గా నియమించబడ్డారు. ఈ పదవి కోసం కట్ల రంగారావు రాష్ట్రస్థాయిలో చక్రం తిప్పారు. ఆయన స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ని ఒప్పించారు. రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి ద్వారా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మాట్లాడించి పదవి తమ వర్గానికి ఇప్పించుకోవడంలో సఫలీకృతులయ్యారు. గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ నే నమ్ముకొని ఉన్న కట్ల రంగారావు వర్గానికి పదవి రావడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. అధికారం ఉన్న లేకపోయినా నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి పార్టీలోనే కొనసాగటం ఆయన నీతి నిజాయితీకి అద్దం పడుతుంది. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన నిబద్ధత కలిగిన నాయకుడిగా ఆయనకు వైరాలో పేరు ఉంది. అవకాశవాద రాజకీయాలకు దూరంగా ఉండే రంగారావు విద్యార్థి దశ నుండి పి డి ఎస్ యు ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారు. ఆ రోజుల్లో కాంగ్రెస్ కుటుంబాల్లో పిల్లలు, పి డి ఎస్ యు లో, కమ్యూనిస్టు కుటుంబాల పిల్లలు ఎస్ ఎఫ్ ఐ, ఏ ఎస్ ఎఫ్ ఐ సంఘాలలో పనిచేసేవారు. అభ్యుదయ భావాలను పునికి పుచ్చుకున్న రంగారావు సౌమ్యశీలి అజాత శత్రు వు. తర్వాత కాంగ్రెస్ అనుబంధ విద్యా ర్థి సంఘంమైన ఎన్ ఎస్ యు ఐ లీడర్ గా, పనిచేశారు. చదువు తర్వాత యూ త్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా జిల్లా, రాష్ట్రస్థాయిలో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా , డిసిసి ఫోక్స్ పర్సన్ గా, జౌళి శాఖ టూత్ బోర్డు డైరెక్టర్గా, పిసిసి కార్యదర్శిగా, జిల్లా టెలికాం మెంబర్గా, డి సి సి టాస్క్ ఫోర్స్ యూత్ సెక్రటరీగా, కరీంనగర్ పార్లమెంటరీ కాంగ్రెస్ క్యాంపియన్ ఉపాధ్యక్షుడిగా, పనిచేసిన ఆయన ప్రస్తుతం టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ గ్రూపు రాజకీయాల్లో పొంగులేటి సుధాకర్ రెడ్డి అనుచరుడిగా ఉన్న రంగారావు, సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలోకి వెళ్ళినప్పుడు, కట్ల రంగారావుకి పెద్ద పదవి తోపాటు భారీ ఆఫర్ ఇచ్చినప్పటికీ, కాంగ్రెస్ పార్టీని వీడకుండా, సిద్ధాంతాలకు కట్టుబడిన నాయకుడిగా పేరు గడించారు. ఆ తర్వాత కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి అనుచరుడిగా రాష్ట్రస్థాయిలో రాజకీయ ముద్ర వేశారు. తన తమ్ముడు కట్ల సంతోష్ కి వైస్ చైర్మన్ పదవి ఇప్పించుకోవటంలో కట్ల రంగారావు మార్కు చూపించాడని పురప్రజలు భావిస్తున్నారు.

## వంగవీడు,గ్రామంలో నవ శకం ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**మధిర ప్రజా జ్యోతి:** మండలం పరిధిలో వంగవీడు గ్రామంలో నవ శకం, ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ మరియు ప్రశ్నించే గొంతుక న్యూస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సిద్ధిపోగు ప్రసాద్ హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో వంశీ ఆర్ట్ కేర్ సెంటర్ విజయవాడ వారి సారధ్యంలో గుండెకు సంబంధించిన 2డి ఇకో పరీక్షలు టెక్నీషియన్ సత్య వర్ధన్ నిర్వహించారు. అలాగే రావెల్ల కంటి ఆస్పటల్ విజయవాడ వారి సారధ్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అతి తక్కువ ధరలకు కళ్ళద్దాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్దిపోగు ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు అయిలూరి జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు, జంబూ ప్రశ్నించే గొంతుక న్యూస్ ఖమ్మం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు, పంచాయతీ వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గణితి నారాయణను పరామర్శించిన దేవాదాయ శాఖ అధికారులు



**కారేపల్లి, ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామ నివాసగు గణిత నారాయణ గార్ల వొడ్డు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు ఆయన కుమారుడు సాయి చందు (24) ఇటీవల గుండెపోటుతో మరణించినాడు. శనివారం ఖమ్మం జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వీరస్వామి, ఈవో వేణుగోపాల చార్యులు, వివి నరసింహారావు, కారేపల్లి లో నారాయణ ఇంటికి వచ్చి నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. సాయి చంద్ర ఆత్మ శాంతించాలని వారు కోరారు.

## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో రెడ్ కలర్ డే నిర్వహణ




**మధిర ప్రజా జ్యోతి :**శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో శనివారం'రెడ్ కలర్ డే'ను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు అందరూ రెడ్ కలర్ దుస్తుల్లో స్కూలుకు వచ్చారు. రెడ్ కలర్ ఫ్రూట్స్, వెజిటబుల్స్‌తో టమాటాలు, మిర్చి, గులాబీలు వంటి వాటి తో. అదేవిధంగాఅద్భుత ఆకర్షణగా, విద్యార్థులు 'రెడ్' అనే అక్షర ఆకృతిలో కూర్చొని అందరినీ ఆనందపరిచారు స్కూల్ ఉపాధ్యాయులు చిన్నారులకు రెడ్ కలర్ డే యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రెడ్ కలర్ శక్తి, ప్రేమ, ఆరోగ్యాన్ని సూచిస్తుందని, రెడ్ ఫ్రూట్స్ , వెజిటబుల్స్ (టమాటా, ఆపిల్ వంటివి) విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లతో శరీరానికి మేలు చేస్తాయని తెలియజేశారు. పిల్లల్లో సృజనాత్మకతను పెంచుతాయని పిల్లలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ & కరస్పాండెంట్, బి. అంజన్ బాబు గారు, స్కూల్ డైరెక్టర్ సి. హెచ్. చందు , ప్రిన్సిపల్ డి. శ్రీనివాస్ రావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం మహోత్సవంలో పాల్గొన్న గోవిందపురం ఎల్ కాంగ్రెస్ నాయకులు



**బోనకల్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామంలో... ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలనలో..రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక &విద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి కృషితో.. గోవిందపురం గ్రామంలో కాకపోయినా సుబ్బారావు కు మంజూరైన నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటికి రిబ్బన్ కట్ చేసి . గృహప్రవేశం చేసిన గ్రామ శాఖ అధ్యక్షులు ఉమ్మినేని బాబు కార్యక్రమా ప్రారంభించిన గ్రామ నాయకులు కళ్యాణపు నాగేశ్వరరావు యువజన నాయకుడు రమేష్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరంపురి స్వరూప మంద రాజమణి సాదం కొండలు ఆదూరి మనోజ్ కుమార్ ఉమ్మినేని ప్రవీణ్ అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మల్లు భట్టి విక్రమార్క కృషితో మధిర నియోజకవర్గంలోని శరవేగంగా ఇందిరమ్మ ఇల్లు పూర్తి అవుతున్నాయని, సకాలంలో బిల్లులు అందుతున్నాయని, ప్రతి ఒక్కరూ సకాలంలో ఇల్లులు పూర్తి చేసుకోవాలని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలోని ప్రతి పేదవారు సొంత ఇంటిని నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య బాలకృష్ణ వెంకటేశ్వర్లు తిరుమలి రామకృష్ణ వీరబాబు కిరణ్ ఎస్ కే పాషా కృష్ణ యాకోబ్ తదితులు పాల్గొన్నారు.

## వర్షిణి-హర్షిణి ప్రతీరూపాలు..!

### • నేడు కవలల దినోత్సవం సందర్భంగా..



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి:**ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని గోపి ఉపేందర్–నాగలక్ష్మి దంపతులకు వర్షిణీ–హర్షిణీ కవల పిల్లలు ఉన్నారు. వీరి వయుస్సు 13 సంవత్సరాలు...వీరు ఒకరికి ఒకరు ప్రతిరూపంగా కనిపిస్తారు. ఒకరిని వదిలి..ఇంకోకరు ఉండలేరు... అభిప్రాయాలు, ఇష్టాలు, అభిరుచులు అన్నీ ఒకే తీరుగా ఉంటాయి. ఒకరంటే ఒకరు ఆవాజ్యమైన ప్రేమ కనపరిచే వీరిద్దరు చదువులో కూడ పోటీ పడి చదువుతారు...అలాగే చదివి గురుకుల పాఠశాల లోనే సీటు సాధించారు. ప్రస్తుతం నేలకొండపల్లి గురుకుల బాలికల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నారు. ప్రతీ ఏటా తల్లిదండ్రులు ఫిబవరి 22 కవలల దినోత్సవం ను ఘనంగా నిర్వహిస్తారు.

## పాఠశాల నిర్వహణ ఉపాధ్యాయుల పనితీరు భేష్

### • సర్పంచ్ బి.అంజన్ బాబు, ఏఏపిసి చైర్మన్ మాణిక్యమ్మ




**మధిర ప్రజా జ్యోతి** :మండల పరిధిలోని యుపిఎస్ ఖమ్మంపాడు పాఠశాలలో ప్రతి నెల 4 వ శనివారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పిటీఎం మీటింగు శనివారం ప్రధానోపాధ్యాయులు ఆర్వి సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ అంజన్ బాబు, ఏఏపిసి చైర్మన్ మాణిక్యమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై ప్రభుత్వం ఎన్నో రకాల చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం కల్పించే సదుపాయాలను, తల్లిదండ్రులు వినియోగించుకొని విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి భవిష్యత్తు అద్భుతంగా ఉండేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పరస్పర సహకారంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం, స్కావెంజర్ ల నియామకం వంటి మంచి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు గ్రామస్తులు తల్లిదండ్రులు సహకారంతో ఉపాధ్యాయుల కృషితో అన్ని అంశాల్లో ఖమ్మంపాడు పాఠశాల మండలంలోనే ముందుండటం సంతోషదాయకమని పేర్కొన్నారు. పాఠశాల నూతన భవన నిర్మాణానికి ఉపాధ్యాయ బృందం 50 వేల రూపాయలు విరాళాలు ఇవ్వటం హర్షించదగిన పరిణామం అని పేర్కొన్నారు. విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ హాజరు ప్రతిరోజూ 90 శాతం పైగా ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల చదువు, పాఠశాల పరిశుభ్రత మధ్యాహ్నం భోజనం ఉపాధ్యాయుల పనితీరు తదితర అంశాలపై గ్రామ సర్పంచ్ ఏఏపిసి చైర్మన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు.పాఠశాల అభివృద్ధిలో మా సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు జిటి రామచంద్రారెడ్డి, షేక్ మదార్ ఆర్ బ్రహ్మారెడ్డి వి లక్ష్మారెడ్డి వి లక్ష్మీప్రసన్న కె.సునీత విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.